
**7**

# లీనా యొక్క కుటుంబం

## లీనా యొక్క కుటుంబ కలయిక


లీనా తన కుటుంబంతో ఒక గ్రామంలో ఉంటోంది. ఆమె తన తాత, నానమ్మ, తల్లిదండ్రులు మరియు సోదరుడు షాన్వ్బోర్‌తో కలిసి ఉంటుంది. ఆమె మేనమామలు, అత్తలు మరియు వాళ్ళ పిల్లలు వారి ఇంటికి దగ్గరలో నివసిస్తున్నారు.



NCERT not to be republished

లీనా స్టూల్ మీద నిలబడి ఉంది. ఆమె ఎత్తుగా ఉండటాన్ని ఇష్టపడుతుంది. ఈ కుటుంబంలో అత్యంత ఎత్తైన సభ్యుడిని కనుగొని, వారి చుట్టు వృత్తం గీయండి.

లీనా కుటుంబం మిగతా కుటుంబ సభ్యులందరినీ ఒక చోటికి ఆహ్వానించింది.



## మనం మాట్లాడుకుందాం

ఎ. లీనా యొక్క కుటుంబంలో ఎంత మంది సభ్యులు ఉన్నారు?

బి. కుటుంబంలో ఎత్తైన సభ్యుడిని టిక్ చేయండి.

సి. అందరికంటే పొట్టిగా ఉన్న కుటుంబ సభ్యునిపై టోపీని గీయండి.


డి. లీనా తల్లి కంటే పొడుగ్గా ఉండి లీనా తండ్రి కంటే పొట్టిగా ఉన్నవారెవరు?

ఇ. మీ కుటుంబంలో అత్యంత పొడవైన మరియు అత్యంత పొట్టి అయిన సభ్యులు ఎవరు?

ఎఫ్. మీ తరగతిలో అత్యంత పొడవైన విద్యార్థి ఎవరు?

జి. మీ తరగతి గదిలో మీ కంటే ఎంత మంది పిల్లలు పొడవుగా ఉన్నారు?

© NCERT not to be republished




లీనా కొండ ప్రాంతంలో గుడిసె ఆకారంలో ఉండే ఇంట్లో నివసిస్తుంది. చిత్రంలో మీరు ఆమె ఇంటిని గుర్తించగలరా? సరైన ఎంపిక చుట్టూ వృత్తం గీయండి:

ఎ. ఆమె ఇల్లు దుకాణానికి **దగ్గరగా/దూరంలో** మరియు పాఠశాలకు **దగ్గరగా/దూరంలో** ఉంది.


బి. పాఠశాల దుకాణానికి **దగ్గరగా/దూరంలో** మరియు ఎర్రరంగు పైకప్పు ఇళ్లకు **దగ్గరగా/దూరంలో** ఉంది.

సి. విద్యార్థి పాఠశాల బస్సుకు **దగ్గరగా/దూరంలో** మరియు పాఠశాలకు **దగ్గరగా/దూరంలో** ఉంటాడు.

© NCERT not to be republished

## అద్భుతమైన వాస్తవాలు

ఇది సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం. దీనిని స్టాట్యూ ఆఫ్ యూనిటీ (ఐక్యతా విగ్రహం) అని కూడా పిలుస్తారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం. ఇది భారతదేశంలోని గుజరాత్‌లో ఉంది






## మనం చేద్దాం

ఎ. అన్నింటికంటే పొడవైన దానిని టిక్ ✓ చేయండి

i.




ii.



బి. అన్నింటికంటే తక్కువ ఎత్తు ఉన్న దానిని టిక్ ✓ చేయండి

i.



ii.




సి. అన్నింటికంటే లావు ఉన్న దానిని టిక్ ✓ చేయండి

i.



ii.




డి. అన్నింటికంటే సన్నగా ఉన్న దానిని టిక్ ✓ చేయండి

i.



ii.




© NCERT not to be republished

## ఆలోచించండి మరియు చేయండి


దీని కంటే పొడవైన కర్ర లేదా వెదురును గీయండి—




దీని కంటే చిన్న తాడును గీయండి—




నానమ్మ చిత్ర స్వెటర్ పొడవును చేతి పరిధి (జాన) తో కొలుస్తున్నది.





చిత్ర తన చేతి పరిధి (జాన)ని ఉపయోగించి కర్ర, బల్ల , పెన్సిల్ మరియు నోట్‌బుక్ పొడవును కూడా కనుక్కోవాలనుకుంటుంది.









© NCERT not to be republished

## ఆలోచించి సమాధానం చెప్పండి

ఎ. నా బల్ల ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

బి. నా బ్యాగ్ ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

సి. నా తరగతి గదిలోని నల్లబల్ల ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

డి. నా గణిత పుస్తకం ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

ఇ. నా చేయి ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

డి. నా స్నేహితుని చేయి ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.






చిత్ర తన చేతి పరిధి (జాన)ని ఉయోగించి ఈ వస్తువులన్నింటి పొడవును కనుగొనగలదా? మీ చుట్టూ ఉన్న వస్తువులలో చేతి పరిధి (జాన) కంటే తక్కువగా ఉన్న వాటిని కనుగొని వాటి చుట్టూ వలయం గీయగలరా? ఈ వస్తువుల పొడవును కనుక్కోవడానికి మనం వేళ్లను కూడా ఉపయోగించవచ్చా?



© NCERT not to be republished

## మనం చేద్దాం

ఈ వస్తువుల పొడవును కనుగొనడానికి మీరు చేతి పరిధి (జాన) లేదా వేళ్ల లో దేనిని ఎంచుకుంటారు? ఎందుకు? పట్టికలో మీ ఎంపికల చుట్టూ వలయం చేయండి. ఈ వస్తువుల పొడవును కనుగొనే ముందు వాటి పొడవును ఊహించడానికి ప్రయత్నించండి.

| వస్తువుల పేర్లు | మీరు వేటిని ఉపయోగిస్తారో దాని చుట్టూ వలయం గీయండి? | నా అంచనా | నాకు వచ్చినది |
|---|---|---|---|
| సీసా  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| చెంచా  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| పెన్సిల్  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| నా స్నేహితుడి ముక్కు  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| కాలు  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| తాళం చెవి  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |

© NCERT not to be republished

| పాదం పొడవుతో కొలత | పాదం పొడవు యొక్క నా అంచనా | వచ్చిన పాదం పొడవు కొలత |
|---|---|---|
| నేను కూచున్న చోటు నుండి తరగతి గది తలుపు మధ్య దూరం | | |
| తరగతి గదికి ఒకవైపు | | |
| మంచానికి మరియు వాష్‌రూమ్‌కి మధ్య దూరం | | |
| మీ గది యొక్క రెండు గోడల మధ్య దూరం | | |






## మనం చేద్దాం


ఎ. బరువైన వస్తువును టిక్ ✓ చేయండి.

i.





ii.





బి. తేలికైన వస్తువును టిక్ ✓ చేయండి

i.







ii.






© NCERT not to be republished

సి. బరువైన వస్తువుకి రంగు వేయండి.


i.




ii.



iii.




iv.



డి. తేలికైన వస్తువుకు రంగు వేయండి.


i.




ii.



iii.



iv.





## మనం మాట్లాడుకుందాం

ఎ. నువ్వు మరియు నీ స్నేహితుడిలో ఎవరు ఎక్కువ బరువు కలిగి ఉంటారు? మీరు ఎలా తెలుసుకొంటారు? తరగతిలో చర్చించండి.

బి. మీ బరువును తెలుసుకోండి. మీ బరువు సాధారణంగా ఎలా, ఎక్కడ తనిఖీ చేయబడుతుందో మీరు చెప్పగలరా?

© NCERT not to be republished



## మనం చేద్దాం

**ఎ. బకెట్‌ను నీటితో నింపండి.**



i. బకెట్‌ని నింపడానికి __________ జగ్గుల నీరు అవసరం.

ii. బకెట్‌ని నింపడానికి __________ గ్లాసుల నీరు అవసరం.

iii. బకెట్‌ని నింపడానికి __________ గిన్నెల నీరు అవసరం.

**బి. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.**


i. మీ నీళ్ల సీసాని నింపడానికి ఎన్ని కప్పుల నీరు అవసరం? __________


ii. ఇప్పుడు అదే కప్పుతో మీ స్నేహితుడి నీళ్ల సీసా నింపండి. మీ స్నేహితుడి నీళ్ల సీసాని నింపడానికి ఎన్ని కప్పుల నీరు అవసరం? __________

iii. ఏ సీసాలో ఎక్కువ నీరు పడుతుంది? __________

iv. మరొక సీసాతో దీన్ని ప్రయత్నించండి. ఏ సీసాలో తక్కువ నీరు పడుతుంది?

**సి. ఎక్కువ నీరు దేనిలో పడతాయో దాని చుట్టూ వలయం గీయండి.**











© NCERT not to be republished


## డి. నీరు మనకు చాలా ఉపయోగకరం.

కింద ఇచ్చిన పనులు చేయడానికి అవసరమైన నీటి మొత్తాన్ని టిక్ ✓ చేయండి.

i.



పళ్ళు తోముకోవడం కోసం



ఒక బకెట్ నిండా నీళ్ళు



ఒక జగ్గు నిండా నీళ్ళు


ii.



స్నానం కోసం



ఒక బకెట్ నిండా నీళ్ళు



ఒక నీటి తొట్టి


iii.



2 గ్లాసుల నిమ్మకాయ రసం చేయడం కోసం



ఒక జగ్గు నిండా నీళ్ళు



ఒక బకెట్ నిండా నీళ్ళు


iv.



ఒక మొక్కకు నీరు పట్టడానికి



ఒక జగ్గు నిండా నీళ్ళు



ఒక బకెట్ నిండా నీళ్ళు

© NCERT not to be republished



## ప్రాజెక్టు పని

ఎ. స్నానం చేయడానికి షవర్ లేదా కొళాయి నీటికి బదులుగా బకెట్‌లో నీటిని ఎందుకు వాడాలో చర్చించండి.

బి. రంగురంగుల పొడవాటి కాగితపు ముక్కలను (స్ట్రిప్స్) ఒక భాగాన్ని పొట్టిగా మరియు మరొకటి పొడవుగా చింపి అతికించండి. ఈ కాగితపు ముక్కలు (స్ట్రిప్స్) వేర్వేరు పరిమాణాలలో ఉండాలి.

| **పొట్టి**<br>ఇవి పొట్టివి | **పొడవైనవి**<br>ఇవి పొడువ్వి |
|---|---|
| | |

సి. మోసుకువెళ్లడానికి తేలికైన మరియు కష్టంగా ఉన్న వస్తువుల జాబితాను తయారు చేయండి.

| **మోసుకెళ్లడం సులభం** | **మోసుకెళ్లడం కష్టం** |
|---|---|
| | |
| | |
| | |

డి. వివిధ పరిమాణాలు గల సీసాలు, గిన్నెలు మరియు గ్లాసులను తీసుకోండి. ఇప్పుడు సీసాలో ఎన్ని గ్లాసుల లేదా గిన్నెల నీరు నింపవచ్చో చూడండి. వీటిలో ఏది ఎక్కువ నీటిని నిల్వ చేయగలదు?

పిల్లలు రోజుకు ఎన్ని గ్లాసుల నీళ్లు తాగుతారో అడగండి. గ్లాసులో నీరు మిగిలితే, వాటిని పారవేయాలా లేదా మొక్కలకు పోయాలా అనే దాని గురించి చర్చించండి. నీరు మిగిలితే వారు ఏమి చేస్తారో అడగండి. తమ పరిసరాలలో వృధాగా పోతున్న నీరు గురించి వారికి అవగాహన కల్పించండి. వాడుకలో లేనప్పుడు కుళాయిని మూసివేయడం, నీటిని తిరిగి ఉపయోగించడం మొదలైన విధాలుగా నీటిని ఆదా చేసే ఇతర మార్గాలను కూడా చర్చించండి.



© NCERT not to be republished